నమస్తే తెలంగాణ
నిపుణ II Guide to Excellence
www.ntnews.com,
www.facebook.com/ntnipuna
పోటీ పరీక్షల ప్రత్యేకం
మంగళవారం 7 నవంబర్ 2023

భారత పౌరులు కానివారికి కూడా లభించే హక్కు?
**వ్యక్తిగత స్వేచ్ఛ**

ఏ రాజ్యాంగ సవరణ పౌరుని ప్రాథమిక రక్షణ సార్వభౌమాధికారం, సమగ్రతను రక్షించడం అని పేర్కొన్నది?
**15వ రాజ్యాంగ సవరణ**

భారత పౌరసత్వం పొందడానికి ఒక వ్యక్తి కనీసం ఎంత కాలం ఇక్కడ నివసించి ఉండాలి?
**ఐదేళ్లు**

# ప్రపంచంలో మొదటిసారిగా స్త్రీలకు ఓటుహక్కును కల్పించిన దేశం?




గ్రూప్స్ ప్రత్యేకం
## పాలిటీ

**1. కింది స్టేట్‌మెంట్లలో ఏక కేంద్రక వ్యవస్థను గురించి వర్ణించేది ఏది?**
1) ప్రాదేశిక విభాగానికి కేంద్ర ప్రభుత్వంతో సమ హోదా ఉంటుంది
2) ప్రాదేశిక విభాగాలు కేంద్ర ప్రభుత్వానికి ఆధీన ఏజెన్సీలుగా ఉంటాయి
3) రాష్ట్రాల హక్కులతో జాతీయ సమైక్యతను కాపాడుతుంది
4) ప్రభుత్వ విధులను ఒకే వ్యక్తి చేతిలో ఉంచుతుంది

**2. నిశ్చితవాక్యం(ఎ):** లిఖిత రాజ్యాంగాలు దృఢమైనవి.
**హేతువు (ఆర్):** దృఢ రాజ్యాంగాలు సవరణ నిమిత్తం ప్రత్యేక విధానాన్ని నిర్ణయిస్తాయి.
1) (ఎ), (ఆర్) రెండూ విడివిడిగా వాస్తవాలే, (ఎ) కి (ఆర్) సరైన వివరణ
2) (ఎ), (ఆర్) లు రెండూ విడివిడిగా వాస్తవాలే, (ఎ) కి (ఆర్) సరైన వివరణ కాదు
3) (ఎ) వాస్తవం, (ఆర్) అవాస్తవం
4) (ఎ) వాస్తవం, (ఆర్) వాస్తవం

**3. వాస్తవం (ఎ):** భారత రాజ్యాంగం ఏక పౌరసత్వాన్ని ప్రసాదిస్తుంది
**కారణం(ఆర్):** భారతదేశంలో గల భిన్నత్వం దృష్టిలో ఉంచుకొని జాతీయ సమైక్యత, సమగ్రతకు మనదేశం ఏక పౌరసత్వాన్ని అనుసరిస్తుంది.
1) (ఎ) కి (ఆర్) సరైన వివరణ
2) (ఎ) కి (ఆర్) సరైన వివరణ కాదు
3) (ఎ) మాత్రమే సరైంది
4) (ఆర్) మాత్రమే సరైంది

**4. రాజ్యాంగం కుల వ్యవస్థను గుర్తించకపోవడానికి కారణమేమిటి?**
1) భారతదేశం లౌకిక రాజ్యం
2) ఇది అసమానతలకు దారి తీస్తుంది కాబట్టి రాజ్యాంగానికి వ్యతిరేకం
3) అస్పృశ్యతకు దారి తీస్తుంది
4) పైవన్నీ

**5. ఏ దేశం ప్రపంచంలో మొదటి సారిగా స్త్రీలకు ఓటు హక్కును కల్పించింది?**
1) ఐర్లాండ్ 2) ఇండియా
3) న్యూజిలాండ్ 4) అమెరికా

**6. పౌరసత్వానికి సంబంధించిన కింది స్టేట్‌మెంట్లను పరిశీలించండి?**
ఎ) రాజకీయ సభ్యత్వం ఉన్న వ్యక్తి పౌరసత్వం లభిస్తుంది
బి) ప్రజాస్వామ్య సామ్యవాద రాజకీయ వ్యవస్థలో పౌరుడు రాజకీయ పార్టీలో పాల్గొని, పదవులను అనుభవిస్తాడు
సి) ప్రజాస్వామ్య రాజకీయ వ్యవస్థలో ఓటు వేసే హక్కు తప్పనిసరి
డి) ప్రజాస్వామ్య దేశాలు ఎక్కువగా తన భూభాగంలో జన్మించిన వారికి మాత్రమే పౌరసత్వాన్ని కల్పిస్తాయి
1) ఎ 2) బి, సి
3) ఎ, బి 4) ఎ, బి, సి, డి

**7. కింది ఏ దేశంలో 1971లో స్త్రీలకు ఓటు వేసే హక్కు లభించింది?**
1) ఆస్ట్రేలియా 2) న్యూజిలాండ్
3) మెక్సికో 4) స్విట్జర్లాండ్

**8. భారత రాజ్యాంగంలోని మౌలిక లక్షణాలను సవరించే అధికారం పార్లమెంట్‌కు లేదని సుప్రీంకోర్టు ఏ కేసులో తీర్పునిచ్చింది.**
1) గోలక్‌నాథ్ కేసు 1967
2) కేశవానంద భారతికేసు 1973
3) ఎ.కె. గోపాలన్ కేసు 1950
4) చంపకమ్ దొరైరాజన్ కేసు 1951

**9. కింది వాటిలో భారత రాజ్యాంగంలో కనిపించే లక్షణాలు ఏవి?**
ఎ) సవరణకు అనేక రకాల విధానాలు
బి) సవరణ ప్రారంభించడానికి రాష్ట్రాలకు అధికారం లేదు
సి) కొన్ని సవరణలను రాష్ట్ర శాసన సభలు మాత్రమే ఆమోదిస్తే సరిపోతుంది
డి) రాజ్యాంగ సవరణలకు సంబంధించిన వివాదాల పరిష్కారానికి పార్లమెంట్ సంయుక్త సమావేశాల ఏర్పాటు
1) ఎ, బి, డి 2) ఎ, బి
3) బి, సి, డి 4) ఎ, సి, డి

**10. కింది స్టేట్‌మెంట్లలో సరైనవి ఏవి?**
1) రూల్ ఆఫ్ లా అనేది రాజ్యాంగానికి ప్రాథమిక అంశం. ఇది 368వ ఆర్టికల్ ప్రకారం సవరించడానికి వీలులేదు
2) రూల్ ఆఫ్ లా అనేది రాజ్యాంగానికి ప్రాథమిక అంశం. ఇది 368వ ఆర్టికల్ ప్రకారం సవరించబడుతుంది
3) భారత రాజ్యాంగం ముఖ్య అంశంగా రూల్ ఆఫ్ లా ఉన్నది 4) పైవన్నీ

**11. నిశ్చితవాక్యం(ఎ): దృఢ రాజ్యాంగాలు న్యాయపరమైన శ్వాసద్వారానే జీవిస్తాయి**
**హేతువు (ఆర్):** దృఢ రాజ్యాంగాలు పనిచేయడానికి తగిన రీతిలో సవ్యంగా చేయడానికి సమర్థవంతమైన మార్గం న్యాయపరమైన అన్వయం మాత్రమే.
1) (ఎ), (ఆర్) రెండూ విడివిడిగా వాస్తవాలే, (ఎ) కి (ఆర్) సరైన వివరణ
2) (ఎ), (ఆర్) లు రెండూ విడివిడిగా వాస్తవాలే, (ఎ) కి (ఆర్) సరైన వివరణ కాదు
3) (ఎ) వాస్తవం, (ఆర్) అవాస్తవం
4) (ఎ) వాస్తవం, (ఆర్) వాస్తవం

**12. కింది దేశాల్లో ఏక పౌరసత్వం ఉన్న దేశం ఏది?**
1) యూఎస్ఏ 2) ఆస్ట్రేలియా
3) పూర్వం యూఎస్ఎస్ఆర్
4) ఏదీకాదు

**13. భారతీయ పౌరుడు ఏ ఇతర దేశంలోనైనా సహజంగా పౌరసత్వం పొందినట్లయితే తన భారతీయ పౌరసత్వాన్ని కోల్పోతాడా?**
1) అవును 2) కాదు
3) తెలియజేసినట్లయితే
4) ఆ వ్యక్తి తన పౌరసత్వాన్ని వదులుకోవలసి వస్తే

**14. ద్వంద్వ పౌరసత్వం కలిగిన దేశం ఏది?**
1) భారతదేశం 2) ఇంగ్లండ్
3) యూఎస్ఏ 4) జపాన్

**15. కింది వాటిలో ఏకకేంద్ర లక్షణం కానిదేది?**
1) లిఖిత రాజ్యాంగం
2) అదృఢరాజ్యాంగం
3) సమగ్ర న్యాయవ్యవస్థ
4) ఏక పౌరసత్వం

**16. భారత పౌరసత్వ చట్టం 1986 ప్రకారం కింది ఏ పద్ధతి ద్వారా ఒక వ్యక్తి ఇండియా పౌరసత్వం పొందుతాడు?**
ఎ) పుట్టుకతో బి) వారసత్వం ద్వారా
సి) నమోదుతో డి) జాతీయతతో
ఇ) భూభాగంతో సంబంధం లేకుండా
పై వాటిలో సరైనవి
1) ఎ, బి, సి, డి, ఇ 2) ఎ, బి
3) ఎ, బి, సి, ఇ 4) సి, డి, ఇ

**17. కింది వాటిలో యూనివర్సల్ పౌరసత్వం అనే భావనను బలపరిచే అంశం ఏది?**
1) వ్యక్తులందరి హక్కులకు గుర్తింపు
2) పౌరులందరి హక్కులకు గుర్తింపు
3) అందరికీ సాధారణ హక్కులుండి మైనారిటీలకు ప్రత్యేక హక్కులుండటం
4) ప్రపంచంలో ఏక పౌరసత్వం

**18. ఒక వ్యక్తికి ఒకే పౌరసత్వం, ఒకే ఓటు అనే అంశాన్ని టి.ఇ మార్షల్ దేనితో జతకట్టారు?**
1) పెట్టుబడి దారీతనం, మార్కెట్ సామాజిక విధానంతో
2) 19వ శతాబ్దిలో వచ్చిన వెనుబడినదారుల తిరుగుబాటు
3) మార్క్సిజం రావడం
4) రాజకీయ పార్టీలు రావడం

**19. భారత రాజ్యాంగం**
1) ఏక పౌరసత్వాన్ని కల్పిస్తుంది
2) ద్వంద్వ పౌరసత్వాన్ని కల్పిస్తుంది
3) పౌరసత్వం గురించి ఎలాంటి అంశాలను పేర్కొనలేదు
4) బహుళ పౌరసత్వ కల్పన

**20. భారత ప్రభుత్వం భారత పౌరులకు ద్వంద్వ పౌరసతాన్ని ఎలాంటి పరిస్థితుల్లో కల్పిస్తుంది?**
1) భారతదేశంతో సంబంధం కలిగి ఉన్నదేశాల్లో నివసించే వారికి
2) గల్ఫ్‌ప్రాంతంలో మాత్రమే
3) కేవలం కొన్ని దేశాల్లో మాత్రమే
4) అన్ని విదేశాలకు

**21. కింది వాటిని పరిశీలించండి?**
ఎ) ఏక పౌరసత్వం
బి) ద్వంద్వ పౌరసత్వం
సి) రాష్ట్రపతి పాలన ఉండదు
డి) ఏక రాజ్యాంగం
ఇ) అత్యవసర పరిస్థితి అధికారాలు
**పైవాటిలో మన రాజ్యాంగంలో ఉన్న ఏక కేంద్ర లక్షణాలకు సంబంధించి సరైనవి ఏది?**
1) ఎ, బి 2) ఎ, బి, సి
3) ఎ, డి, ఇ 4) సి, డి, ఇ

**22. క్లిమ్లిక్కా పౌరసత్వ సిద్ధాంతం దేనిపై ఆధారపడింది?**
1) సాంస్కృతిక వ్యత్యాస హక్కులు
2) ఒకే వ్యక్తికి ఒకే ఓటు సిద్ధాంతం
3) మైనారిటీలకు ఓటింగ్ విషయంలో ప్రత్యేక వెసులుబాటు
4) ఉమ్మడి పౌరసత్వ సూత్రం

**23. కింది వాటిలో సార్వత్రిక యోజన ఓటు హక్కు గల దేశంలో దేన్ని నియోజక గణం అంటారు?**
1) రాష్ట్రంలోని మొత్తం పౌరుల జనాభా
2) స్త్రీలు, పిల్లలు తప్ప రాష్ట్రంలోని మొత్తం జనాభా
3) రాష్ట్రంలోని వయోజనుల మొత్తం జనాభా
4) పిచ్చివాళు, నేరగాళ్లు తప్ప, రాష్ట్రంలోని మొత్తం వయోజనులు

**24. లౌకికతత్వం భారత రాజ్యాంగ మౌలిక లక్షణంగా సుప్రీంకోర్టు ఏ కేసులో తీర్పు ఇచ్చింది?**
1) ఎస్.ఆర్.బొమ్మై Vs యూనియన్ ఆఫ్ ఇండియా
2) భరత్ కుమార్ Vs కేరళ రాష్ట్రం
3) ఉన్ని కృష్ణన్ Vs ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం
4) కేశవానంద భారతి Vs కేరళ రాష్ట్రం

**25. రాజ్యాంగ మౌలిక లక్షణం కానిది కింది వాటిలో ఏది?**
1) సమాఖ్య 2) లౌకిక వాదం
3) న్యాయసమీక్షాధికారం
4) న్యాయస్థాన క్రియాశీలత

**26. కింది వాటిలో భారత రాజ్యాంగ లక్షణం కానిది ఏది?**
1) న్యాయవ్యవస్థ స్వేచ్ఛ
2) న్యాయవ్యవస్థ ఆధిపత్యం
3) అధికారాల ఏర్పాటు
4) అధికారాల విభజన

**27. దృఢమైన రాజ్యాంగం అంటే?**
ఎ) లిఖిత రాజ్యాంగం
బి) సవరణ అనుమతించని రాజ్యాంగం
3) 3/4 వంతు మెజారిటీతో సవరించవలసినది
4) సాధారణ శాసన నిర్మాణానికి భిన్నమైన ప్రత్యేక కార్య విధానం

**28. భారత పౌరసత్వం సంపాదించటం, రద్దు చేయటం వంటి అంశాలు గల పౌరసత్వ చట్టాన్ని ఎవరు ఆమోదించారు?**
1) భారత పార్లమెంట్ 1955
2) భారత పార్లమెంట్ 1950
3) బ్రిటిష్ పార్లమెంట్ 1948 ఆగస్టు
4) ఏదీకాదు

**29. కింది దేశాల్లో ఒకే చర్యలో సార్వత్రిక వయోజన ఓటుహక్కును ప్రవేశ పెట్టిన దేశం ఏది?**
1) యూకే 2) భారత్
3) యూఎస్ఏ 4) ఆస్ట్రేలియా

**30. కింది వారిలో ఓటుహక్కుకు ప్రాతిపదికగా విద్యార్హతలు ఉండాలని పేర్కొన్నవారు?**
1) జె. బెంథమ్ 2) జె.ఎస్. మిల్
3) టి.హెచ్. గ్రీన్ 4) ఇ. బార్కర్

**31. భారత రాజ్యాంగం ప్రకారం కింది వాటిలో ఏవి 26 నవంబర్ 1949 నుంచి తక్షణమే అమల్లోకి వచ్చాయి?**
ఎ) పౌరసత్వం
బి) అత్యవసనర పరిస్థితులు
సి) ఎన్నికలు
డి) సమాఖ్య విధానం
1) ఎ 2) బి, సి
3) ఎ, డి 4) ఎ, సి

**32. పౌరసత్వం ఎప్పుడు రద్దు కాదు?**
1) అత్యవసర పరిస్థితి ఉన్నపుడు
2) యుద్ధ సమయంలో
3) ఎన్నికల సమయంలో
4) ఏ పరిస్థితుల్లోనైన పౌరసత్వం రద్దు చేయవచ్చు

**33. భారతీయ పౌరసత్వం పొందడానికి ఎవరు అర్హులు?**
1) భారత దేశంలో నివసించేవారు
2) భారతదేశంలో జన్మించినవారు
3) పాకిస్థాన్ నుంచి శరణార్థిగా వచ్చినవారు 4) పై అందరూ

**34. భారత రాజ్యాంగంలోని ప్రకరణల్లో భారత దేశంలో పౌరసత్వానికి సంబంధించిన ప్రకరణలు ఏవి?**
1) ప్రకరణ 333-337
2) ప్రకరణ 17-20
3) ప్రకరణ 5-11
4) ప్రకరణలు 1-4

**35. భారత పౌరసత్వం పొందటానికి ఉన్న షరతులు కింది వాటిలో తప్పుగా ఉన్నవి?**
1) పుట్టుకతో పౌరసత్వం
2) వారసత్వం పౌరసత్వం
3) ఆస్తి సంపాదన వచ్చే పౌరసత్వం
4) సహజ పౌరసత్వం

**36. కింది వాటిలో ఎన్ని రకాలుగా భారత పౌరసత్వం సంపాదించవచ్చు?**
1) పూర్వీకుల నుంచి
2) సాధారణీకరణ నుంచి
3) నమోదు చేసుకోవడం
4) పైవన్నీ

**37. ‘ఎ’ అనే వ్యక్తి 1920లో పుట్టాడు. పై చదువుల కోసం చికాగో వెళ్లాడు. అతను అక్కడ అమెరికా అమ్మాయి అయిన ‘బి’ని పెళ్లి చేసుకున్నాడు. 1945లో బోస్టన్‌లో వారిద్దరికి ‘సి’ అనే కొడుకు పుట్టాడు. వారందరూ భారత దేశంలో స్థిరపడదామనే ఉద్దేశంతో 1946లో పూణె వచ్చారు. రాజ్యాంగం అమల్లోకి వచ్చే వరకూ ఆ తరువాత వారు ఇక్కడే ఉన్నారు. ‘సి’ కి భారతదేశ పౌరసత్వం లభించింది.దీనికి కారణం?**
1) అతను 1947 సంవత్సరానికి ముందే అమెరికాలో పుట్టడం
2) అతను భారతదేశంలో స్థిరపడటం, తల్లిదండ్రుల్లో ఒకరు భారతీయులు కావడం
3) అతను 1946లో భారతదేశానికి వచ్చి రాజ్యాంగం ప్రారంభం అయ్యే వరకూ ఇక్కడే ఉండటం
4) విదేశీయురాలయినప్పటికీ అతని తల్లి ‘బి’ కూడా రాజ్యాంగం అమల్లోకి రాకముందే భారతదేశానికి రావడం

**38. సామ్యవాద సిద్ధాంతం కింది వాటిలో దేన్ని ప్రతిబింబించదు?**
1) ఉత్పత్తి సాధనాల మీద రాజ్య నియంత్రణ
2) సామాజిక ఆవశ్యకత మీద ఆధారపడ్డ ఉత్పత్తి
3) సామాజిక సేవా ధ్యేయం
4) స్వేచ్ఛాయుతమైన బహిరంగ పోటీ

**39. పౌరసత్వం పొందటానికి షరతులు రూపొందించే అధికారం ఎవరికి కలదు?**
1) ఎలక్షన్ కమిషన్ 2) పార్లమెంట్
3) రాష్ట్రపతి
4) పార్లమెంట్, రాష్ట్ర శాసన సమానత్వం

### సమాధానాలు

| | | | |
|---|---|---|---|
| 1-2 | 2-1 | 3-1 | 4-4 |
| 5-3 | 6-2 | 7-4 | 8-2 |
| 9-2 | 10-1 | 11-1 | 12-4 |
| 13-1 | 14-3 | 15-1 | 16-3 |
| 17-4 | 18-1 | 19-1 | 20-3 |
| 21-3 | 22-1 | 23-4 | 24-2 |
| 25-4 | 26-2 | 27-4 | 28-1 |
| 29-2 | 30-2 | 31-4 | 32-2 |
| 33-4 | 34-3 | 35-3 | 36-4 |
| 37-2 | 38-4 | 39-2 | |

టాపర్స్ ఇన్‌స్టిట్యూట్,
దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్
9652578639